ప్రజాశక్తి

మంగళవారం 29 నవంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం బాపట్ల



చెక్కు అందజేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్, కలెక్టర్, మేయర్

రైతులకు అండగా ప్రభుత్వం

- కలెక్టర్ దినేష్ కుమార్
- సున్నా వడ్డీ పంట రుణాల చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రైతులకు అన్ని వేళలా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. వైఎస్ ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు, వర్షాల వల్ల పంటలు నష్ట పోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని వారి ఖాతాలలో జమ చేస్తున్న సందర్భంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ప్రకాశం జిల్లా నుంచి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి కలెక్టర్ కూడా పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులైన రైతులకు వారి ఖాతాలలో జమ చేసిన డబ్బులకు సంబంధించిన చెక్కును వారు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం సరఫరా నుంచి పంట విక్రయం వరకు అన్ని దశలలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటూ వ్యవసాయ రంగ అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా బోర్డు ఛైర్మన్ ఆళ్ల రవీంద్రా రెడ్డి, పి.డి.సి.సి. బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా వ్యసాయ అధికారి శ్రీనివాసరావు, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. రవీంద్ర బాబు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గోపీచంద్. ఎల్.డి.ఎం. యుగంధర్, స్పెషల్ డిప్యూటి కలెక్టరు దీబలా షారోన్ పాల్గొన్నారు.

ఇరిగేషన్‌పై ప్రత్యేక సమావేశమెప్పుడో?

- జడ్పీలో వాడివేడి చర్చల అనంతరం నిర్ణయం
- కొలిక్కిరాని గుండ్లకమ్మ.. పురోగతి లేని 'వెలుగొండ'
- ఇన్‌ఛార్జి మంత్రికి పట్టని ఈ వ్యవహారం

గుండ్లకమ్మ ప్రాజెక్టు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఈ నెల 16న జరిగిన జడ్పీ సమావేశంలో ఇరిగేషన్ శాఖపై వాడివేడిగా చర్చ సాగింది. గుండ్లకమ్మ ప్రాజెక్టుతో పాటు చెరువులు, మధ్య తరహా ప్రాజెక్టులు, కాలువల పనులపై చర్చ సాగింది. ఇరిగేషన్ అధికారులు చెప్పిన సమాధానాలకు సంతృప్తి చెందని నేతలు దీనిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జునకు సూచించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఈ ప్రతిపాదన చేశారు. ఎమ్మెల్యే కరణం బలరాం కూడా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడమే మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇన్‌ఛార్జి మంత్రి ఛాంబర్‌లోనే దీనిని ఏర్పాటు చేస్తే బాగుంటుందనే సూచనలు కూడా చేశారు. సమావేశం జరిగి రెండు వారాలు కావస్తున్నా దీనిపై అతీగతీ లేదు.

ఇరిగేషన్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయనే దీనిపై ఉన్నతాధికారులు, జిల్లా అధికారుల సమక్షంలో ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ దిశగా ఇన్‌ఛార్జి మంత్రి గానీ, జిల్లా నేతలు గానీ మళ్లీ దృష్టి సారించలేదు. సమావేశం ఎప్పుడనేదీ తేల్చలేదు. జడ్పీ సమావేశంలో వాడివేడిగా అధి కారులపై మాట్లాడారే తప్ప తర్వాత ఏం చేయా లనే ఆలోచన మాత్రం పాలకుల్లో కనిపించడం లేదు. వాస్తవానికి ఇరిగేషన్ శాఖ పరిధిలో కీలకమైన సమస్యలు పెండింగులో ఉన్నాయి. ప్రధానంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు మర మ్మతులు కొలిక్కి రాలేదు. ఇటీవల తెలుగుదేశం ఎమ్మెల్యేల బృందం కూడా ఈ ప్రాజెక్టును సందర్శించి ప్రభుత్వంపై విమర్శల దాడి చేశారు. అంతకుముందే జడ్పీలోనూ దీనిపై చర్చ సాగింది. అధికారులు నిర్లక్ష్యంపై పాలకపక్ష నేతలే ధ్వజమెత్తారు. కేవలం నిర్లక్ష్యం వల్లనే గేట్లు దెబ్బతిని పోయాయని ఆరోపించారు. ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం కూడా దీని మరమ్మతులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ఈ ఏడాది రైతు లకు నీరిచ్చే అవకాశం ఉందా? లేదా? చెప్పాలని కోరారు. ఇప్పటికీ కొలిక్కి రాలేదు. నీరంతా వృథాగానే పోతోంది. మూడు గేట్లు దెబ్బతిన్నాయి. వాటికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. పూర్తిస్థాయిలో గేట్లు మరమ్మతులు చేయాలంటే నీరంతా బయటకు పోవాల్సిందే.. రిజర్వాయర్‌ను ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఇదంతా ఎప్పటికప్పుడు నిర్వహణ లేకపోవ డమే.. పూర్తిగా గాలికి వదిలేశారు. గేట్లు తుప్పుపట్టాయి. మోటార్లు తిరగడం లేదు. గేట్లకు ఉండే వైర్లు కూడా గ్రీస్, ఆయిల్ వంటివి లేక తుప్పుపట్టాయి. ఇదంతా కేవలం నిర్లక్ష్యం మూలమే. సకాలంలో నిధులు ఇవ్వనందున ప్రభుత్వం ఇందుకు బాధ్యత వహించక తప్పదు. జిల్లా అధికారులకూ పట్టలేదు. వెలుగొండ విషయానికి వస్తే పునరావాసం తేల్చలేదు. 7500 మంది నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వాలి. ఇందుకోసం రూ.1350 కోట్లకు పైగానే నిధులు కావాలి. ఈ నిధులు కేటాయించాలి. అప్పుడే 11 గ్రామాలు ఖాళీ చేయాల్సి ఉంటుంది. కాలనీల్లో కనీసం సౌకర్యాలు కూడా లేవు. ఊళ్లు ఖాళీ చేయాలంటే ముందుగా అక్కడ ▶ 2లో

ఉద్యోగులను చిన్నచూపు చూస్తున్న

ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

- పిడిఎఫ్ అభ్యర్థులనే గెలిపించాలి
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

రాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులను చిన్నచూపు చూస్తున్న ప్రభు త్వానికి తగిన గుణపాఠం చెప్పాలంటే పిడిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించా లని పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావుతో కలిసి సోమవారం మండలంలోని వలపర్ల, కోనంకి, నాగరాజుపల్లి, మార్టూరులోని ప్రభు త్వ, ప్రైవేట్ పాఠశాలలోని ఉపాధ్యాయులను కలిసి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలి పించాల్సిన ఆవశ్యకతను వివరించారు. అనం తరం యుటిఎఫ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్య దర్శి అడుగుల శ్రీనివాసరావు అధ్యక్షతన మా ర్టూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాల యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా వేశంలో వెంకటేశ్వరరెడ్డి మాట్లాడారు. రాష్ట్రం లో విద్యా శాఖ మంత్రి ఉపాధ్యాయులు, ఉద్యోగులను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్య రంగాల్లో ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి అనేక జీవోలను ప్రవేశపెట్టి ఆయా రంగాలను నిర్వీ ర్యం చేసేందుకు కంకణం కట్టుకున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉద్యోగ భద్రతా లేకుండా పనిచేస్తు న్నారన్నారు. పంజాబ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో సిపిఎస్‌ను రద్దు చేశారని, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్‌ని గెలిపిస్తే సిపిఎస్‌ను రద్దు చేస్తామని ప్రియాంకాగాంధీ, గుజరాత్‌లో ఆప్ గెలిస్తే సిపిఎస్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేస్తామని కేజ్రీవాల్ ఇప్పటికే ప్రకటించారని, అయినా ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి పాదయాత్రలో నేటి ముఖ్యమంత్రి జగన్ సిపిఎస్ రద్దు చేస్తామని అట్టహాసంగా ప్రకటించి.. మూడేళ్లు గడిచినా పట్టిం చుకోవడం లేదన్నారు. ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర అసంతప్తితో ఉన్నారని, వారు దాచుకున్న పిఎఫ్, ఎపిజిఎల్ఐ, డీఏ బకాయిలు, మెడికల్ రీయంబర్స్‌మెంట్, సరండర్ లీవ్ ఎన్ క్యాష్‌మెంట్, గ్రాడ్యుటీ వంటి బకాయిలు రూ.1800 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలన్నారు. జాబ్ కేలండర్ ప్రకటించి ఎస్ఐ, గ్రూప్-3, 4 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు కూడా ప్రజలలో ఒక భాగమనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని పేర్కొన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసనమండలిలో ప్రజావాణి వినిపిస్తామని, ప్రజా సమస్యల పట్ల నిరంతర పోరాటం సాగిస్తామన్నారు. అనంతరం జ్యోతిరావు పూలే వర్ధంతి సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రావుల బాపయ్య, మార్టూరు యూనిట్ అధ్యక్షులు షేక్ కమాలుద్దీన్, యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బండారు ఆదినారాయణ, పోపూరి సునీల్‌కుమార్, కందిమళ్ల రవిబాబు, శ్రీపతి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

పూలే సేవలు చిరస్మరణీయం

- రాష్ట్ర మంత్రి డాక్టర్ సురేష్

పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మహాత్మా జ్యోతిరావుపూలే సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర పురపాలక, పట్ట ణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం విజయవాడ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మంత్రి మాట్లాడుతూ సామాజిక అసమానతల మీద పూలే అలుపెరుగని పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో గ్రంథా లయ సంస్థ చైర్మన్ శేషగిరిరావు పాల్గొన్నారు.

2 పోస్టులకు 313 మంది పోటీ..



అటవీశాఖ ఆధ్వర్యంలో శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబైలు ఎకో టూరిజం వద్ద రెండు పోస్టుల కోసం గుంటూరు, నెల్లూరు, ప్రకాశం పలు జిల్లాల నుండి దాదాపు 463 మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో నిర్వహించిన రాత పరీక్షకు 313 మంది పరీక్షలకు హాజరయ్యారు. రెండు పోస్టులకు 313 మంది పోటీ పడటం నిరుద్యోగ తీవ్రతకు అద్దం పడుతోంది.

- ప్రజాశక్తి, పెద్దదోర్నాల

'ఇరిగేషన్'పై ప్రత్యేక సమావేశమెప్పుడో.?

(మొదటిపేజీ తరువాయి)

నివాసాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇళ్లు కట్టుకోవాలి. ఈ ప్రక్రియకు నిధులే కీలకం. దీనిపై జిల్లా స్థాయిలో ఉన్నతస్థాయి సమీక్ష ప్రత్యేకంగా జరగలేదు. మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా ప్రకటనలు తప్ప నిధులపై సిఎం వద్ద గట్టిగా ప్రయత్నం చేయడం లేదనే చర్చ ఉంది. వచ్చే ఏడాది దీన్ని ప్రారంభిస్తామని సిఎం జగన్ ఈ పాటికే ప్రకటించారు. ఇంకా తమ్మవరం ఎత్తిపోతల పథకం, సంగమేశ్వర ప్రాజెక్టు పనులు ఆగిపోయాయి. సోమశిల నీటి తరలింపు జరగాల్సి ఉంది. వర్షాలకు చెరువులు తెగాయి. మరమ్మతులు కూడా లేవు. సాగర్ కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. మరమ్మతులు కాగితాలపైనే కనిపిస్తున్నాయి. చిన్నచిన్న కాలువలు నామరూపాల్లేకుండా పోయాయి. సాగర్ ఆయకట్టులో సాగు కూడా తగ్గుతోంది. ఇలా అనేక రకాల ఇరిగేషన్ సమస్యలున్నాయి. వీటిపై ప్రత్యేక సమావేశం తక్షణం అవసరం ఉంది. జిల్లా నేతలు మరోసారి దీని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది.

ఆటల పోటీలలో ప్రతిభ

ప్రజాశక్తి-కొండపి

కొండపి నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో 42 స్థానాలు కైవశం చేసుకోవడంతో పాటు జిల్లా స్థాయికి అర్హత 37 స్థానాలతో కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కైవశం చేసుకోవడం జరిగిందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.ఎస్ పద్మావతి తెలిపారు. సోమవారం నాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఇంతటి అత్యధిక స్థానాలు సాధించిన విద్యార్థులను మరియు పిడి మేడమ్ ఎన్.అరుణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని వీరాయిపాలెంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కె రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సమస్య పరిష్కారానికి వెంటనే తగుచర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, వీరాయిపాలెం గ్రామస్థులు రమణయ్య, సుబ్బారావు, అంకాలు, చిన్న సుబ్బారావు, పెద్ద సుబ్బారాయుడు, పెద్ద అంజయ్య, పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

ప్రజాశక్తి - గిద్దలూరు

మండలంలోని పొదిలి కొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టడీమెటీరియల్స్ పంపిణీచేయడం జరిగింది. సోమవారం గ్రామానికి చెందిన చేరెడ్డి సిద్దమ్మ భర్త రామిరెడ్డి వర్ధంతి సందర్భంగా రూ.12వేల విలువైన స్టడీమెటీరియల్స్‌ను 10 వతరగతి చదువుతున్న విద్యార్థులకు హెచ్ఎం బొర్రా వెంకటరత్నం చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ వినియోగించుకొని బాగా చదువుకొని మంచి ఫలితాలను సాధించాలని కోరారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆమె తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో దాత చేరెడ్డి సిద్దమ్మ, వీరి కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య, ఖాదర్ వలీ, డీ.పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ పద్ధతులు అవలంబించాలి

ప్రజాశక్తి-దరిశి

ప్రకృతి వ్యవసాయ సేంద్రీయ పద్ధతులు అవలంబించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటరు డాక్టరు ఎన్‌వి దుర్గా ప్రసాద్ అన్నారు. సోమవారం ప్రకృతి వ్యవసాయ సేంద్రీయ పద్ధతులపై ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ నేషనల్ ఫార్మింగ్ అనే కార్యక్రమం ప్రకృతి వ్యవసాయ రైతులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టరు రాజశేఖర్, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టరు భారతి రైతులకు ప్రకృతి వ్యవసాయం సూచనలు, సలహాలు అందించారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్తలు వెంకటేశ్వరరెడ్డి, డాక్టరు ఎం ఉష, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIK JAMSHEER (Old Name), S/o Mahaboob Subhani, D.No.2-52, Islam Peta, Opp. Junior Colege, Chimakurthy, Prakasam Dist., A.P., India. I have changed my name from SHAIK JAMSHEER to SHAIK JAMSHIR (New Name). Henchforth i will be known as SHAIK JAMSHIR will be applicable for all purposes.

CHANGE OF NAME

I, RASOOL KHAN MAHAMMAD (Old Name),S/o.ZAFERULLA KHAN MOHAMMAD H.No.42-1-161,East Kammapalem, Ongole, Prakasam Dt,A.P-523001 I Have Changed my Name from RASOOL KHAN MAHAMMAD to RASOOL KHAN MOHAMMAD (New name),S/o.ZAFERULLA KHAN MOHAMMAD, Hance forth i will be know as RASOOL KHAN MOHAMMAD will be applicabul for all purpose

C.P.C. ఆర్డరు 1 రూలు 10 ప్రకారము నోటీసు
కందుకూరు సీనియర్ సివిల్ జడ్జ్ గారి కోర్టులో

I.S.No. 376 / 2022
O.S.No. 260 / 2016

గాయకవాడ కృష్ణవేణి – Petitioner / వాది
Vs
గాయకవాడ రమణమ్మ
వగైరాలు – Respondents / ప్రతివాదులు

To,
(7) **గాయకవాడ బ్రహ్మ రావు,**
తండ్రి లేటు **కృష్ణారావు,**
(15) **గాయకవాడ సురేఖ,** తండ్రి **వేణుగోపాల రావు,**
(17) **గాయకవాడ లక్ష్మీ ప్రసన్న,**
తండ్రి **వేణుగోపాల రావు,** 7, 15 మరియు 17 వారల నివాసము సి.ఎస్.పురం రోడ్డు, పామూరు గ్రామం మరియు మండలము, ప్రకాశము జిల్లా.
అయ్యా / అమ్మ,

పైనంబరున దావాలో మిమ్ములను 7,15 మరియు 17 ప్రతివాదులుగా చేర్చమని కోరి Petitioner / వాది, పై పిటిషన్ మీ వగైరాలపైన దాఖలు చేసి యున్నది. సదరు పిటిషన్ మీకు నోటీసు నిమిత్తమై తేది:09-12-2022న వాయిదా వేయబడి వున్నది. కాన సదరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పై పిటిషన్ విషయమై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడును.

కె. రాజశేఖర రెడ్డి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
వాది అడ్వకేట్, కందుకూరు.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No.30/2019 in O.S. No.88/2018

Between :
సుంకరి వెంకట రంగయ్య ..... వాది/ DHR
Vs.
నండూరి కోటాచారి ..... ప్రతివాది/ JDR

To
JDR : నండూరి కోటాచారి, తండ్రి : హనుమయ్య, రిటైర్డ్ ఉద్యోగి, నివాసం : డోర్ నెం.14-184/48, దరిశి గ్రామం మరియు పోస్టు, దరిశి మండలం, ప్రకాశం జిల్లా.

మీరు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు తేది.28.12.2022న ఉదయం గం॥10.30 ని॥లకు, పై కోర్టులో స్వయంగా గాని లేక ఏజెంటు ద్వారా హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుసు కొనవలసినది లేని యెడల మీ పరోక్షము తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 28.12.2022

స్థలం : దరిశి **తేది : 24-11-2022**

ఇట్లు
జి.టి. శివశర్మ
వాది/ డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 95054 00327

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 189 /2021

BETWEEN
చెరుకూరి వెంకటేశ్వర్లు ..వాది
మరియు
చెరుకూరి ఏడుకొండలరావు మరియు ఇతరులు ......ప్రతివాదులు

TO
దొడ్డా ప్రవలిక, W/o రాజేష్
R/o కొల్లావారిపాలెం, పర్చూరు మండలము
బాపట్ల జిల్లా

వాది అయిన చెరుకూరి వెంకటేశ్వర్లు S/oశాంతయ్య R/o అన్నంబొట్లవారిపాలెం గ్రామము. వారు క్రింద ఉదహరించిన దావా షెడ్యూలు ఆస్తిని 3 విభాగములుగ హద్దులతో విభజించి 1 భాగము వారికి స్వాధీనము ఇప్పించవలసినదిగ పరిహారము కోరుచు మరియు సదరు విభజన అయ్యే వరకు మీరు దావా షెడ్యూలు ఆస్తి ఉమ్మడి స్వాధీనములోనికి మీరు చొరబాటు చేయకుండా పర్మనెంట్ ఇంజక్షన్ ఇప్పించవలసినదిగ పరిహారము కోరుచు మరియు దావా పూర్తి పరిష్కారము అయేవరకు తాత్కాలిక ఇంజక్షన్ కోరుచు పిటీషన్ I.A. NO: 353/2021 నున్ను మీతో పాటు మరో ముగ్గురి పై సదరు పై దావా దాఖలు చేసినారు కావున, 2022 వ సంవత్సరం నవంబర్ నెల 30 వ తారీకున పగలు గం.10.30 నిముషములకు పై కోర్టులో మీరు స్వయముగా గాని, ఖుద్దున గాని, హాజరై మీ సంజాయిషీ చెప్పు ఆన్సరు దాఖలు చేసుకొనుటగాని లేక అందుకొరకు సమయము కోరుకొనుట గాని చేయవలయును. లేని ఎడల మీ పరోక్షమున వ్యాజ్యమును విమర్శ చేసి దావా తీర్మానము చేయుదురని తెలుసుకొనవలసినది.

SCHEDULE

Prakasam district registrar Parchur S.R.O H/O Garnepudi village Annambhoila varipalem gramapanchayath S.NO 30/11/B Door NO 4-165-Assess ment NO 206 - an extent of 270.74 square yards site init R.C.C roofed residential building - 40 square feet iron roofed bath room and lavatory 1403 square feet build area ground floor-281 3/4 square feet build area first floor-situated with in the following boundaries: E: Panchayath Bazaar, 34 feet, S: The house of Mannem Srinivasa Rao,71 feet, W:The property of Makkena Siva Kumari etc., 34 feet, N: The house of Chennupati Srinivsa Rao, 71 feet

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
మేరకు చాగంటిసుబ్బారావు
అడ్వకేట్, పర్చూరు

మహారాజశ్రీ ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ఒంగోలు

O.S.N0.139/2010

Between :
వలేటి వెంకట రంగయ్య (డైడ్) మరియు ఇతరులు .... **వాదులు**
మరియు
కైల శేషయ్య మరియు ఇతరులు .... **ప్రతివాదులు**
టు

డి232) దగ్గుపాటి శోభారాణి, తండ్రి (లేటు) మల్లిఖార్జున రావు,భర్త చినఖార్జున రావు, హిందు, కూలి.
డి233) దాసరి వనమ్మ, భర్త (లేటు) శ్రీను, వయస్సు 39 సం॥లు, హిందు.
డి234) దాసరి స్వాతి, తండ్రి (లేటు) శ్రీను, వయస్సు 28 సం॥లు, హిందు.
డి235) దాసరి శ్రీజ, తండ్రి శ్రీను, వయస్సు 26 సం॥లు, హిందు.
డి240) దాసరి రమణమ్మ, భర్త (లేటు) ఆదినారాయణ, వయస్సు 40 సం॥లు, హిందు, కూలి.
డి241) దాసరి శేషమ్మ, తండ్రి (లేటు) ఆదినారాయణ, వయస్సు 20 సం॥లు, హిందు.
డి242) పుల్ల లక్ష్మీ భవాని, భర్త (లేటు) శ్రీను, వయస్సు 37 సం॥లు, హిందు, కూలి.
డి243) పుల్ల భార్గవి, తండ్రి (లేటు) శ్రీను, వయస్సు 21 సం॥లు, హిందు.
డి244) పుల్ల తేజ,తండ్రి(లేటు)శ్రీను,వయస్సు 19 సం॥లు, హిందు. తండ్రి (లేటు) శ్రీను,వయస్సు28సం॥లు, హిందు.
డి246) జూపూడి శ్రీవేణి,తండ్రి (లేటు) శ్రీను, వయస్సు 19 సం॥లు, హిందు
డి247) మన్నం యమున, తండ్రి(లేటు) నాగయ్య,భర్త అంకమ్మ రావు, వయస్సు 30 సం॥లు,హిందు, కూలి.
డి248) మన్నం హరిబాబు,తండ్రి (లేటు) నాగయ్య, వయస్సు 28 సం॥లు, హిందు, కూలి.
డి250) మెడికొండి పార్వతి,భర్త (లేటు) బాలస్వామి, వయస్సు 49 సం॥లు, హిందు, కూలి.
డి251) మెడికొండ జార్జి, తండ్రి (లేటు) ఆరోగ్యం, వయస్సు 30 సం॥లు, హిందు, కూలి.
డి252) మెడికొండ ప్రకాశం,తండ్రి (లేటు) ఆరోగ్యం, వయస్సు 30 సం॥లు, హిందు, కూలి.
డి256) దేవరపల్లి శ్రీను,తండ్రి (లేటు) సుబ్బారావు, వయస్సు 21 సం॥లు, హిందు.
డి257) దేవరపల్లి కోటేశ్వరమ్మ,భర్త పెరికల కోటేశ్వరరావు, వయస్సు 19 సం॥లు, హిందు
డి258) పొదలకూరు హరిబాబు,తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు 25 సం॥లు, హిందు.
డి260) కోమటికుంట జ్యోతి,భర్త మురళి, వయస్సు 21 సం॥లు, హిందు, కూలి.
డి261) పొదలకూరు నరసింహారావు,తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు 19 సం॥లు, హిందు.
డి263) ఆలూరి సుబ్బులు, భర్త (లేటు) శ్రీను,తండ్రి బాలకోటయ్య, వయస్సు 36 సం॥లు, హిందు, కూలి.
డి268) దేవరపల్లి పద్మరావు,తండ్రి (లేటు) యానాదయ్య, వయస్సు 40 సం॥లు, హిందు, కూలి.
డి269) మేకల రవణమ్మ,భర్త (లేటు) శింగయ్య, వయస్సు 50 సం॥లు, హిందు, కూలి.
డి270) మేకల కామక్షమ్మ,తండ్రి (లేటు) శింగయ్య, వయస్సు 29 సం॥లు, హిందు, కూలి.

పై వారందరి నివాసం - పేర్నమిట్ట గ్రామము, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో కోర్టు వారు మీకు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తము తేది.06-12-2022కు వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం గం॥10.30 ని॥లకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయముగా గాని లేదా మీ ఏజెంటు ద్వారా హాజరై సంజాయిషి తెలుపుకొనవలెను. లేనిచో కోర్టు వారు కేసు మీ పరోక్షమున తీర్మాణించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు, మేకల రామమూర్తి, అడ్వకేట్, ఒంగోలు.

దావా సమను
మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్ నెం: 253/2019

బద్దిగం నాసరమ్మ ......వాది
వర్సెస్
కొమెర నాగభూషణం .... ప్రతివాది
టు,
కొమెర నాగభూషణం
తండ్రి: వెంకటయ్య, వెల్లంపల్లి గ్రామం
త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా.

పై దావా మీపై ప్రామిసరి నోటు బాకీ వసూలు చేయు నిమిత్తం దాఖలు చేసియున్నారు. అట్టి దావా నందు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ అందుకొనక కాలాయాపన చేయుచున్నారు. అందుచే శ్రీ కోర్టులో మీ హాజరు నిమిత్తం తేదీ: 02-12-2022న ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ముందు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున దావాను తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
దొండపాటి గాంధీరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9000020664.

పబ్లిక్ నోటీసు

ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, గుడ్లూరు మండలం, వెంకంపేట గ్రామ కాపురస్తుడు (లేటు) దుగ్గినేని సుబ్బరాయుడు గారి కుమారుడు లక్ష్మయ్య అను నేను ఇందుమూలంగా తెలియ జేయునది ఏమనగా.

నేను ప్రకాశం జిల్లా, ఒంగోలు మండలం, ముక్తినూతలపాడు రెవిన్యూ సర్వే నెం. 200 నందు 40 గదుల ఖాళీ స్థలమును ఒంగోలు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు నందు డాక్యుమెంట్ నెం. 5975/2011 రిజిష్టరు పొంది ఉంటిని. సదరు దస్తావేజుకు లింకు డాక్యుమెంటు నెం. 4180/1982 గా కలదు. సదరు దస్తావేజులు తీసుకొని నేను నా మోటారు సైకిల్ మీద తేది. 28-11-2022న ఒంగోలు నుండి పేర్నమిట్ట వెళుతుండగా లింక్ డాక్యుమెంట్స్ నెం. 4180/1982 ఒరిజినల్ దస్తావేజు మిస్ అయినది. సదరు విషయం ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చియున్నాను. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినచో క్రింది అడ్రస్సుకు తెలుపగలరు.

ఇట్లు
దుగ్గినేని లక్ష్మయ్య
85 30.1-136
వెంకంపేట పోస్టు, గుడ్లూరు మండలం,
ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా.
సెల్: 8328072902

మహారాజశ్రీ ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలు

I.A.NO.160/2022
O.s.N0.219/2022

Between :
కాజా వెంకట పూర్ణచంద్ర రావు
Rep. by గార్డియన్ తల్లి కాజా ఆదిలక్ష్మమ్మ
మరియు ఒకరు .... పిటీషనర్స్
మరియు
కోట పద్మావతి
Rep. by its GPA ఏజెంటు బాలిన సుధాకర్
మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్
టు
ఆర్6
మన్నం రాధారాణి
భర్త అంజనేయులు, వయస్సు 50 సం॥లు, గృహిణి
నివాసం , Z.P. కాలనీ, మంగమూరు డొంక,
ఒంగోలు.

పై నెంబరు పిటీషన్‌లో కోర్టు వారు నీకు నోటీసులు పంపగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నావు. కావున కోర్టు వారు నీకు నోటీసు నిమిత్తము తేది.06-12-2022కు వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం గం॥10.30 ని॥లకు పై తెలిపిన కోర్టులో నీవు స్వయముగా గాని లేదా నీ ఏజెంటు ద్వారా హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను. లేనిచో కోర్టు వారు కేసు నీ పరోక్షమున తీర్మాణించబడును.

ఇట్లు,
పి.రఘురామ్
అడ్వకేట్, బాపట్ల.

పంటల మార్పిడిని అవలంబించాలి

ప్రజాశక్తి- సంతమాగులూరు

నల్ల తామర పురుగుల కారణంగా మిర్చి పంటకు నష్టం వాటిల్లుతుందని, ఈ నేపథ్యంలో రైతులు పంట మార్పిడి చేసి అనుకూలమైన పంటలను సాగు చేసుకోవాలని మార్టూరు ఉద్యాన అధికారి బి.హనుమంతు నాయక్ తెలిపారు. మండల పరిధిలోని కొమ్మాలపాడు రైతు భరోసా కేంద్ర పరిధిలో రైతులు సాగు చేసిన మిరప పంటను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మిరప పంటలో ఉధతిగా ఉన్న నల్ల తామర పురుగుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. విచక్షణా రహితంగా పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి జీవన శిలీంధ్రాలు, జీవన ఎరువులను వినియోగించుకోవాలనాన్రు. పొలాల చుట్టూ రక్షణ పంటగా జొన్న లేదా మొక్కజొన్న నాలుగు వరసలు వంతున వేయాలన్నారు.

మిర్చిపంటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి

పసుపు మరియు నీలిరంగు జిగురు అట్టలు ఎకరానికి 40–50 వంతున ఏర్పాటు చేయడం ద్వారా తల్లి పురుగుల ఉధతిని నివారించవచ్చునని తెలిపారు. రైతులు వినియోగించే పురుగుమందులలో వేప నూనె ఖచ్చితంగా కలపాలన్నారు. నల్ల తామర పురుగులకు కలుపు మొక్కలు, పిచ్చి దోస, తోటకూర, దువ్వెన బెండ, వయ్యారిభామ, గడ్డి చామంతిని ఆశ్రయం కల్పిస్తాయని తెలిపారు. అందువల్ల పంటచేలల్లో కలుపు మొక్కలు పెరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. తామర పురుగు వల్ల ఆకులు, పువ్వుల, కాయలకు నష్టం జరుగుతుందన్నారు. లక్షణాలు కనబడగానే తెగులు సోకిన మొక్కను పీకి వేయాలన్నారు. నల్ల తామర పురుగులు కేవలం మిరప పంట మీదే కాకుండా మామిడి, మునగ, టమోటా, చిక్కుడు, దొండ, బంతి, దోస, ధనియాలు, వాము, కాకర, పుచ్చ, బొప్పాయి, మినుము, పత్తి పంటలకు కూడా వ్యాప్తి చెందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మోతాదు ఖాదర్ మస్తాన్, గ్రామ ఉద్యాన సహాయకుడు కటారు రవి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు, కూలీలు

పేదలకు భూములు పంచాలి

ప్రజాశక్తి -మద్దిపాడు

అర్హులైన పేదలకు భూములు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు ఉబ్బా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలపరిధిలోని నాగన్నపాలెంలో వ్యవసాయ పనులు చేస్తున్న కూలీల చేత సోమవారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోజు రోజుకు వ్యవసాయ కూలీల పరిస్థితి, జీవన విధానం దయనీయంగా మారుతుందన్నారు. పనిదినాలు తగ్గిపోతున్నాయని తెలిపారు. కార్మికుల జీవన విధానం బాగు పడాలంటే భూములు పంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకంలో భూ పంపిణీ కలిపి దశ రత్నాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూలీలు మధు, హనుమంతరావు, జయ, చంద్రయ్య, పద్మ, సుబ్బరత్నం తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులపై సమీక్ష

బల్లికురవ : మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపిడిఒ సిహెచ్.కష్ణ తెలిపారు. మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జగనన్న కాలనీల లబ్ధిదారులు గహనిర్మాణాలను వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలను ప్రతిపాదనలు పంపాలన్నారు. వెల్ఫేర్ స్కీమ్, స్వమిత్ర సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్య.కా.సం జిల్లా కమిటీ ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా ఆంజనేయులు, కృష్ణమోహన్

ప్రజాశక్తి చిన్నగంజాం

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా మోంద్రు ఆంజనేయులు, టి.కృష్ణమోహన్ ఎన్నికయారు. చిన్నగంజం ఐటిఐ కాలేజీలో సోమవారం నిర్వహించిన జిల్లా మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆఫీస్ బేరర్స్‌గా బి.అగస్టీన్ , తంగిరాల వెంకటేశ్వర్లు, బి.సుబ్బారావు, నారాయణరెడ్డి, అమతరావు, ఎం. సత్యనారాయణ సుబ్బారావు, దొడ్డ జయమ్మ, పూసపాటి సుబ్బరాజు ,గొల్లపూడి అంజయ్య, మోంద్రు సుబ్బారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోంద్రు ఆంజనేయులు ,కష్ణమోహన్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో మహాసభ నిర్వహించిన నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లాలో భూమి లేని పేదలందరికీ భూమి పంచే విధంగా పోరాటాలు

మోంద్రు ఆంజనేయులు, టి. కృష్ణమోహన్

నిర్వహిస్తామని తెలిపారు. వ్యవసాయ కూలీలకు కనీస వేతన చట్టం అమలయ్యే విధంగా కషి చేస్తామని అన్నారు సమస్యల సాధన కోసం భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా పోరాటాల నిర్వహిస్తామని అన్నారు.

స్పందన అర్జీలను పరిష్కరించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి- రేపల్లె

స్పందనలో కార్యక్రమంలో వచ్చే అర్జీలు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ఆర్‌డిఒ జగన్నాథం పార్థసారథి అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలపై 4 అర్జీలు వచ్చినట్లు ఆర్‌డిఒ తెలిపారు. స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలను తూతూ మంత్రంగా విచారణ చేయకుండా పూర్తిస్థాయిలో విచారించి సమస్య పరిష్కారం అయ్యేటట్లు అధికారులు చూడాలన్నారు. ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. స్పందనలో ఒకసారి వచ్చిన వినతలు మళ్లీ మళ్లీ

అర్జీలను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

రాకూడదన్నారు. అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని పరిష్కరించిన సమస్యలను చిత్రాలతో సహా పోర్టల్‌లో పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - సంతనూతలపాడు రూరల్

డిసెంబర్ 8, 9,10 తేదీలలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా మండలంలోని బి.మాచవరం, ఎనికపాడు గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం జెండాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల ప్రారంభ సందర్భంగా డిసెంబర్ 8న

జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు ఐద్వా జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ బందాకరత్, సంఘం జాతీయ అధ్యక్ష కార్యదర్శులు విజయరాఘవన్ బి.వెంకట్ , రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దడాల సుబ్బారావు , వి.వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.శ్రీనివాసరావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు, నాయకులు అన్నవరపు వేణు, అన్నవరపు రవి, పుల్లగూర చిన్న కోటేశ్వరరావు, అన్నవరపు కోటిలింగయ్య , ఈదర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

హత్యకు గురైన నాగమ్మ

అల్లుడి చేతిలో అత్త హతం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

అల్లుడి చేతితో అత్త హత్యకు గురైన ఘటన మండల పరిధిలోని పెద్దమంతనాల చెంచుగూడెంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... కుడుముల నాగమ్మ(40),ఆమె కుమార్తె ప్రక్కప్రక్కన ఇళ్లలో నివాసముంటున్నారు. నాగమ్మ అల్లుడు నాగరాజు తన భార్యను కొడుతుండడంతో అత్త పలు మార్లు వారించింది. మళ్లీ రాత్రి సమయంలో నాగరాజు తన భార్యపై దాడి చేస్తుండగా నాగమ్మ వెళ్లి అల్లుడినితో తోసింది. దీంతో ఆగ్రహించిన నాగరాజు అత్తను గొడ్డలితో తలపై కొట్టడంతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న సిఐ మారుతీ కృష్ణ, ఎస్‌ఐ శ్రీనివాసరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

ఆర్‌టిసి బస్సు ఆటోను ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని ఉమ్మడివరం సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. పురుగు మందుల లోడుతో వస్తున్న ఆటోను బస్సు ఢీ కొట్టడంతో దీంతో గుంటూరు వెంకటప్ప కాలానికి చెందిన ఆటో డ్రైవర్ వెంకటేశ్వర్లు మృతిచెందాడు. ఆటోలో ఉన్న పలువురికి గాయాలయ్యాయి. ఎస్‌ఐ సైదులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

గాయపడిన కానిస్టేబుల్ మృతి

చీరాల : రోడ్డు ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్ చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. ఈరుపాలెం పోలీసుల కథనం ప్రకారం.. ప్రకారం బాపట్ల జిల్లా సువార్టుపురానికి చెందిన దేవరకొండ శ్రీకాంత్ (35) పల్నాడులో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధులకు హాజరయ్యేందుకు ఆదివారం రాత్రి బైకు చీరాలకు బయలు దేరాడు. తోటవారిపాలెం దండేకాలనీ వద్ద బ్రిడ్జి సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న ఆటో బైకును ఢీకొంది. దీంతో శ్రీకాంత్‌కు తీవ్ర గాయాల య్యాయి. మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈపూరుపాలెం ఎస్‌ఐ జనార్ధన్ కేసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

వెంకటేశ్వర్లుకు అభినందనలు

సంతనూతలపాడురూరల్ : సర్వే ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సంతనూతలపాడు సర్వేయర్ నాళం వెంకటేశ్వర్లును సోమవారం పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శీలం శ్రీనివాసరావు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బత్తుల శ్రీనివాసరావు, విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

వరిసాగుపై అవగాహన

రేపల్లె : మండల పరిధిలోని పేటేరు గ్రామంలో ఎఒ ఆర్.విజయ బాబు ఆధ్వర్యంలో వరి సాగుపై రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. క్షేత్ర దినోత్సవం సందర్భంగా పేటేరు గ్రామంలోచిరుసంచుల రకాలతో రైతులు సాగు చేసిన పొలాలను సందర్శించారు. బిపిటి – 3082, బిపిటి–2358 వంగడాల యొక్క లక్షణాల గురించి రాఘవేంద్రరావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎం, డిఎసిఎమ్ వరప్రసాదరావు , గ్రామ సర్పంచి కనపర్తి వసుమతి రవి కిరణ్, మండల ఉపాధ్యక్షుడు రావు నెహ్రూ లక్ష్మి, ప్రభాకర్ రావు, రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

రైతులను ఆదుకొనేందుకు కృషి : కలెక్టర్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

రైతులను ఆదుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. గత ఏడాది, ప్రస్తుత రబీ, ఖరీఫ్ సీజన్‌లో సున్నా వడ్డీ రాయితీ, పంట నష్టం పరిహారం పెట్టుబడి రాయితీ నిధుల చెక్కులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సున్నావడ్డీ పెట్టుబడి రాయితీ కింద జిల్లాలో 41,216 మంది రైతులకు రూ 8.94 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. గత నెలలో వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం కింద 3,597 రైతులకు రూ 3.05 కోట్లు నగదు మంజూరైనట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆన్ లైన్ ద్వారా బటన్ నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేసినట్లు

చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే రఘుపతి

తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని డిఆర్‌సి సమావేశ మందిరంలో సిఎం వీక్షణ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, బాపట్ల ఎమ్మెల్యే, మాజీ ఉప సభాపతి కోన రఘుపతి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, బాపట్లఎమ్మెల్యే కోన రఘుపతి చేతుల మీదుగా రైతులకు చెక్కులు పంపిణీ చేశారు.

రైతులకు భరోసా : కోన రఘుపతి

బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా భరోసా కల్పిస్తుందని తెలిపారు. విత్తు వేసే దగ్గర నుంచి విత్తనోత్పత్తి వరకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అప్పుల బారిన పడకుండా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రస్తుత వాతావరణం అనుకూలించడంతో రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, వ్యవసాయ శాఖ జేడీ అబ్దుల్ సత్తార్, ఎఎంసి చైర్మన్ కృష్ణమూర్తి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పవన్‌ను అభినందిస్తున్న సుకుమార్ బాబు

'వివేకా' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఈనెల 12,13,14 తేదీల్లో గోవాలో నిర్వహించిన జాతీయ యూత్ నేషనల్ గేమ్స్ కబడ్డీ పోటీల్లో తమ విద్యార్థి బండ్లమూడి పవన్ ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు వివేకా విద్యా సంస్థల డైరెక్టర్ యు.సుకుమార్ బాబు తెలిపారు. డిసెంబర్ 22 నుంచి 26 వరకూ నేపాల్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు పవన్ అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌ను కళాశాల డైరెక్టర్ సుకుమార్ బాబు సోమవారం అభినందించారు. నేపాల్ నిర్వహి స్తున్న పోటీల్లో పాల్గొనేందుకు రూ.5వేల ప్రోత్సాహక బహుమతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భవాని ప్రసాద్, డీన్ బోస్, కో ఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు .

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు బూదవాడ విద్యార్థులు

ప్రజాశక్తి -పంగులూరు.

జిల్లా స్థాయిలో నిర్వహించిన కౌశల్ ప్రతిభ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రమైన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి కౌశల్ ప్రతిభ పోటీల్లో పోస్టర్ ప్రజెంటేషన్ ఆజాదీకా అమత్ విభాగంలో జి. మురళీకృష్ణ సాయిరాం ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అదేవిధంగా ఆర్. మనస్విని, బి.శివాని, బి. దివ్య క్విజ్ టీం జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు.

విద్యార్థికి మెమోంటో అందజేస్తున్న హెచ్.ఎం లక్ష్మీనారాయణ

ఐలవరం విద్యార్థికి ద్వితీయ బహుమతి

ప్రజాశక్తి- భట్టిప్రోలు

ఆజాదీకా అమత్ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన కౌశల్ 2022 "జ్ఞప్తికి తెచుకుందాం శాస్త్రవేత్తల హేళ పోస్టర్ ప్రజంటేషన్‌లో ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి జొన్నదుల గణేష్ బాపట్ల జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాటూరు లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ మేరకు గణేష్‌కు జ్ఞాపిక , సర్టిఫికెట్, రూ.2 వేల నగదు బహుమతిని సోమవారం అందజేశారు. డిసెంబర్‌లో విజయవాడలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ప్రజంటేషన్‌కు గణేష్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపాడు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

స్పందన అర్జీలు పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

స్పందన కార్యక్రమం ద్వారా అర్జీలు గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం స్పందన కార్యక్రమ నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. గడువులోపు అర్జీలు పరిష్కరించని అధికారులపైచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివజ్యోతి, సిపిఒ భరత్ కుమార్, రవాణా శాఖ అధికారి కె.చంద్రశేఖర్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జేడీ హనుమంతరావు, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్,మత్స్య శాఖ జేడీ సురేష్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు,మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అనుకూల సమయంలో..

బస్సు నడపాలని ఆర్‌టిసి డిఎంకు వినతి

ప్రజాశక్తి- రేపల్లె

రేపల్లె నుంచి నిజాంపట్నం వెళ్లే ఆర్‌టిసి బస్ సర్వీసును విద్యార్థులకు అనుకూలమైన సమయంలో నడపాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిపో మేనేజర్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రేపల్లె పట్టణ కార్యదర్శి ఎం.సూర్య ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు రేపల్లె నుంచి నిజాపట్నం ఐటిఐ కళాశాలకు, నిజాంపట్నం నుంచి డిగ్రీ, జూనియర్ కాలేజీలకు వచ్చి చదువుకుంటున్నట్లు తెలిపారు. అయితే సరైన సమయంలో బస్సు లేకపోవడం విద్యార్థులు అవస్థలు పడుతు న్నారన్నారు. సాయంత్రం సమయంలో రేపల్లె నుంచి నిజాపట్నం వెళ్లే బస్సు 5.30, 6.30 గంటలకు బయలు దేరుతున్నట్లు తెలిపారు. అది నిజాం పట్టణానికి రాత్రి 7.30 గంటకు చేరుతున్నట్లు తెలిపారు. దీంతో ఐటిఐ విద్యార్థులు తిరిగి రేపల్లె వచ్చే సరికి రాత్రి 9 గంటలు అవుతుందన్నారు. ఫలితంగా హాస్టల్లో ఉండే విద్యార్థులు భోజనం అందక

ఆర్‌టిసి డిఎంకు వినతి పత్రం ఇస్తున్న విద్యార్థులు

ఆకలితో అలమటిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు విద్యార్థుల సమస్యలను దృష్టి పెట్టుకొని విద్యార్థులకు అనుకూలమైన సమయంలో బస్సు నడపాలని కోరారు. దీంతో స్పందించిన డిపో మేనేజర్ మాట్లాడుతూ బస్సు సర్వీసును ఎస్ఐ నిలుపుదల చేయమంటంతో తాము ఆపినట్లు తెలిపారు. ఎస్ఐతో మాట్లాడాలని సూచించారు. దీంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.సాయి, కె.శశి కుమార్, వెంకటేష్, డి.మూర్తి, ఏ.అఖిల్, రాజేష్, నరేంద్ర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : మోపిదేవి

ప్రజాశక్తి - నగరం

పేదల సంక్షేమమే ధ్యేయం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ తెలిపారు. మండల పరిధిలోని అల్లపర్రు గ్రామంలో గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణ గడప గడపకూ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహాత్మ జ్యోతి పూలే సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య, ఎంపిడిఒ రాధా రమణ, తహశీల్దార్ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి నాగమణి, గ్రామ సర్పంచి సహనాజ్ సుల్తానా, అలపర్తి రమణారావు, గాజుల రామారావు, బెల్లంకొండ సత్యనారాయణ, షేక్ ఖాదర్, సజ్జన్ రావు పాల్గొన్నారు. **కర్లపాలెం :** పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన

స్థానికులతో మాట్లాడుతున్న ఎంపీ మోపిదేవి వెంకట రమణ

సాగిస్తున్నట్లు డిప్యూటీ మాజీ స్పీకర్, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండల పరిధిలోని నల్లమోతువారిపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోన రఘుపతి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంబంధించిన బుక్‌లెట్స్‌ను ప్రజలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సీతారాంరెడ్డి, జడ్‌పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఎంపిపి యారం వనజ, నల్లమోతువారిపాలెం ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు, ఇన్‌ఛార్జి కుంట రత్నబాబు, మండల ఉపాధ్యక్షుడు సుబ్బారావు, ఎంఇఓటిసి ఆసిఫ్ ఆలీ, కో ఆప్షన్ మెంబర్ అమీర్ బేగ్, నాయకులు పేరాల వెంకట సురేష్, తాజ్, హరిబాబు రెడ్డి, ఆమోస్, లక్ష్మారెడ్డి, జగ్గయ్య, బెనర్జీ, సర్పంచులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

ముగిసిన వారోత్సవాలు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక రోటరీ కమిటీ హాలులో నిర్వహిస్తున్న రోటరీ యువజన వారోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. విజేతలకు డిఎస్‌పి శ్రీకాంత్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబూరావు, పివి.తులసీరామ్, సుభాషిణి, లితకుమారి, వలివేటి మురళీకృష్ణ, నళిని, పోలుదాసు రామకృష్ణ, డివి.సురేష్, గుర్రం రాఘవరావు, ఎం. రామారావు, బి.హేమంత్ కుమార్, కె. ఏకాంబరేశ్వరబాబు,ప్రతాప్, రోటరీ, ఇన్నర్ వీల్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

చీరాల: నందాల్యలోని రామకృష్ణ పీజీ కళాశాల ఇండోర్ స్టేడియంలో ఈనెల 25 నుంచి 27 వరకూ రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చీరాల తైక్వాండో క్లబ్ విద్యార్థులు పాల్గొని 15 బంగారు పతకాలు, ఐదు రజిత, 10 కాంస్య పతకాలు సాధించినట్లు కోచ్ సయ్యద్ సలావుద్దీన్ తెలిపారు. కోచ్‌లు వెంకట ప్రసాద్, ప్రశాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ పతకాలు సాధించినట్లు ఆయన తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ కోశాధికారి, ప్రకాశం జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ సలాం అభినందించారు.

మతతత్వ రాజకీయాలతో

దేశ సమగ్రతకు పెను ముప్పు

ఆవాజ్ రాష్ట్ర కన్వీనర్ ఎంఎస్ చిట్టి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మతతత్వ రాజకీయాలు దేశ సమగ్రతకు పెనుముప్పు అని, సమాజ మనుగడకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఆవాజ్ రాష్ట్ర కన్వీనర్ ఎంఎస్ చిట్టి తెలిపారు. స్థానిక ఎల్‌బిజి భవనంలో ఆవాజ్ ప్రకాశం జిల్లా 2వ మహాసభ ఎస్ కే ఖాదర్ భాషా అధ్యక్షతన సోమవారం జరిగింది, ఈ మహాసభకు రాష్ట్ర కన్వీనర్ ఎం.ఎస్. చిట్టి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలోని అన్ని మతాల వారు సుఖశాంతులతో జీవించినప్పుడే సమాజంలో శాంతి విరాజిల్లుతుందన్నారు, బిజెపి ప్రభుత్వం ఎన్నికల లబ్ధి కోసం పదవి దాహంతో సమాజంలో మత విభేదాలు సష్టించుకుంటూ దేశాన్ని అల్లకల్లోలం చేస్తుందన్నారు. ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని, వారి అభివద్ధికి రంగనాథ్ మిశ్రా ప్రసాద్ కమిటీలు చేసిన సూచనలు పాలక పార్టీలు అమలు చేయడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం లవ్ జిహాది పేరుతో హత్యలు, ఇజా ఆజాద్ పేరుతో దాడులు చేస్తూ ముస్లింలను దేశద్రోహులుగా చిత్రీకరిస్తుందన్నారు, మహాసభలో ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు సయ్యద్ హనీఫ్, ఎం డి బేగ్ మాట్లాడారు. 15మంది తో ఆవాజ్ ప్రకాశం జిల్లా కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఎమ్‌డి యాసిన్, ఎంఎస్ బేగ్, జిల్లా కమిటీ సభ్యులుగా ఎమ్‌డి బేగ్, ఎస్‌కె జమీర్, ఎస్‌కె అమీర్ సయ్యద్ హుస్సేన్, నన్నే సాహెబ్, ఎస్‌కె కాలేషా, ఎస్‌కె కరిముల్లా, అజీజ్ ఖాన్, ఎస్‌కె కాసిం, ఎస్‌కెగులాం రసూల్, ముగ్గురు కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు.

ఎన్నికైన ఆవాజ్ నూతన కమిటీ

బీమా రంగంలో

సంస్కరణలను వ్యతిరేకిస్తూ ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

భారత బీమా నియంత్రణ సంస్థ (ఐఆర్‌డిఏఐ) బీమా రంగంలో తలపెట్టిన ప్రమాదకర సంస్కరణలకు వ్యతిరేకిస్తూ ఎల్‌ఐసి ఒంగోలు బ్రాంచ్ కార్యాలయం వద్ద ఎల్‌ఐసి ఏఓఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కాలం సుబ్బారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 12 లక్షల మంది ఏజెంట్లు సంస్థ కోసం, ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. ఏజెంట్ల ఉపాధిని, ప్రజల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఐఆర్‌డిఏఐ ప్రతిపాదించిన బీమాసుగం ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. దీంతో బీమా రంగంపై ప్రైవేట్ సంస్థల ఆధిపత్యం పెరిగిపోయి ప్రజలకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. మరోవైపు ప్రజలు కట్టే పాలసీ ప్రీమియంపై జిఎస్‌టి రూపంలో కోట్ల రూపాయలు ప్రజల నుండి కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తుందన్నారు. ఏజెంట్లు భవిష్యత్తుని కాపాడేందుకు ఏజెంట్స్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 9న హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు ఏజెంట్లు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఏజెంట్ల నిరసనకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ డివిజన్ నాయకులు పారా శ్రీనివాసరావు మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు కె. బాలచంద్రం, ఎన్. వెంకట్రావు, బి. వెంకట్రావు, ఒంగోలు బ్రాంచ్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. వెంకటేశ్వర్లు, సిహెచ్. వి. సుబ్బారెడ్డి, నాయకులు ఎం. కొండలరావు, కె. రమణా రెడ్డి, కె. వీరభద్రరావు, పురుషోత్తం, బాబు, ఆర్. శ్రీరామ్ మూర్తి, ఆర్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

చంద్రశేఖర్ రెడ్డిని అరెస్టు చేయాలి

తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అయినంపూడి రమేష్

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత నారాచంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు యువనేత నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డిని అరెస్టు చేయాలని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అయినంపూడి రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తమ టార్గెట్ లోకేష్ అని వ్యాఖ్యానించడం ద్వారా వారి ఫ్యాక్షన్ మనస్తత్వాన్ని బయటపెట్టుకున్నారని అన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి వ్యాఖ్యలను బట్టి పరిటాల రవీంద్ర హత్య కేసులో నిందితుడైన మొద్దు శ్రీనుకు అప్పటి కాంగ్రెస్ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అర్ధవుతోందన్నారు. ఈ నేపథ్యంలో చంద్రశేఖర్ రెడ్డిని అరెస్టు చేసి.. లోతుగా విచారిస్తే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని తెలిపారు.

నగరోత్సవంలో శిద్దాదంపతులు

ఘనంగా అయ్యప్ప నగరోత్సవం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక హరిహరక్షేత్రంలో అయ్యప్ప నగరోత్సవం, పడిభజన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సోమవారం రాష్ట్ర మాజీమంత్రి శిద్దారాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతులకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. హరిహరక్షేత్ర దేవాలయ సముదాయంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి విశేష పూజలు చేశారు. సాయంత్రం స్థానిక హరిహరక్షేత్రం నుంచి పట్టణంలోకి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అయ్యప్ప నగరోత్సవం భారీగా నిర్వహించారు. కార్యక్రమాలలో శిద్దా ట్రస్టు సభ్యులు శిద్దావెంకటేశ్వర్లు, శిద్దాపాండు రంగారావు, సుధావళి దంపతులు, శిద్దాసుధీర్‌కుమార్, శిద్దాసుధాకర్, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా సూర్యప్రకాశరావు, శిద్దాహనుమంతరావు, జ్యోతి గ్రానైట్ ఎక్స్‌పోర్ట్సు సిఈఓ శివరామ్, గోల్డెన్ గ్రానైట్ జిఎం ఏ గిరిబాబు,ఫణికుమార్,కామాక్షి గ్రానైట్ ప్రతినిధి శిద్దాశ్రీనివాసరావు,ఐఎంజిసి గ్రానైట్ జిఎం నాగరాజు, బొమ్మిశెట్టికిరణ్, నూకలసురేంద్ర, సిహెచ్ హనుమంతరావు, గ్రంధి శ్రీహరి, అద్దంకి మురళీ,కృష్ణప్రసాదు పాల్గొన్నారు.

బంగారు కిరీటానికి విరాళం

ప్రజాశక్తి-పామూరు

పట్టణంలో అయ్యప్పదేవాలయంలోని స్వామి వారికి బంగారు కిరీటానికి కనిగిరి మాజీ ఎఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ రూ.1,11,116లు విరాళంగా ప్రకటించారు. సోమవారం ఆయన అయ్యప్పస్వామి ఆలయంలో తనవంతుగా కిరీటానికి విరాళమందిచనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థాన ఆలయ ప్రధాన అర్చకుడు చిమట పట్టాభిస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాలదారులకు శాశ్వతఅన్నదాన కార్యక్రమానికి, స్వామివారి కిరీటానికి మిత్ర బృందం ద్వారా విరాళాలు సేకరిస్తున్నందుకు దారపనేని చంద్రశేఖర్‌ను దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి సుబ్బయ్య, దేవస్థానం గౌరవ అధ్యక్షులు విశ్వనాధుని సత్యనారాయణ (మణికంఠ స్వామి) అభినందించారు. ఈ సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ దేవస్థానం అభివద్ధి కొరకు ఎటువంటి కార్యక్రమాలను చేపట్టిన తన వంతు కషి చేసి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, రాచూరి సురేష్, మాల్యాద్రి, జాజం హరికష్ణ పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న కార్మికుడి కుటుంబ సభ్యులు

పింఛన్ సమస్య కోసం ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-టంగుటూరు

తమ సమస్యను పంచాయతి రాజ్ అధికారులు పరిష్కరించని పక్షంలో తనకు చావే శరణ్యమని ఎం నిడమలూరు గ్రామనివాసి, విశ్రాంత పంచాయతీ కార్మికుడు యోహాను భార్య రాహేలమ్మ బోరున విలపించారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట గ్రామస్తులతో కలిసి ఆమె ఆందోళనకు చేసింది.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త యోహాను మండలంలోని ఎం నిడమాలూరు గ్రామంలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన తరువాత 2015వ సంవత్సరంలో మరణించాడన్నారు. తన భర్త మరణానంతరం తన కుటుంబానికి రావలసిన వేతనం, పెన్షన్ నిధులు రూ.11.96 లక్షలు ఇంతవరకూ చెల్లించకుండా పంచాయతీరాజ్ అధికారులు తనను ముప్పు తిప్పలు పెడుతున్నట్లు వాపోయింది. దీనిపై గతంలోనే మండల స్థాయి అధికారులతో పాటు జిల్లా పంచాయతీ అధికారికి కూడా వినతి పత్రం సమర్పించానని, అయినా ఇప్పటి వరకూ ఎవరూ పట్టించుకోలేదని ఆమె వాపోయింది. దీంతో మండల సిఐటియు నాయకుల దష్టికి సమస్య తీసుకెళ్లినట్లు చెప్పారు. సిఐటియు జిల్లా కార్యదర్శి టంగుటూరి రాము ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్తులతో కలిసి ఆమె ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగడంతో అధికారులు రాహేలమ్మ సమస్యపై చర్చించారు. ఎంపిడిఒ పి అజిత గ్రామపంచాయతీ కార్యదర్శి బి సుబ్బాయమ్మను పిలిపించి మాట్లాడగా పంచాయతీ కార్మికుడు యోహానుకు సంబంధించిన సర్వీసు రికార్డు తన వద్ద లేదని వివరించారు. దీనిపై ఎంపిడిఒ పంచాయతీ కార్మికుడు యోహాను కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తనకు ఒక నెల సమయం ఇవ్వాలని, మీ సమస్యను ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు తమ ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి టంగుటూరి రాము, నాయకులు శిఖా బెనూన్, ఈఓపీఆర్డీ నర్రా జగదీష్ బాబు, పంచాయతీ కార్యదర్శి బి సుబ్బాయమ్మ తదితరులు ఉన్నారు.

అర్హులైన పేదలకు భూములివ్వాలని వినతి

ప్రజాశక్తి-కనిగిరి

హనుమంతునిపాడు మండలంలో అర్హులైన పేదలకు భూములు పంపిణీ చేయాలని కోరుతూ ఏపీ వ్యవసాయకార్మిక సంఘం నాయకులు కనిగిరి ఆర్‌డిఒ కె సందీప్‌కుమార్‌కు గ్రీవెన్స్‌డేలో వినతిపత్రం అందజేశారు. ఏపీ వ్యవసాయకార్మిక స ంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ఆర్‌డిఒతో మాట్లాడుతూ హాజీపురం రెవెన్యూపరిధిలో కొత్తసీతారామపురం ,మిట్టపాలెం, హాజీపురం గ్రామంలో 530 ఎకరాలు భూస్వాములు బినామిపేర్లతో ఆక్రమించారని, 54 మందికి చెందిన211 ఎకరాలు రద్దుచేయాలని తహశీల్దార్‌కు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఏడోవిడత భూపం పిణీ మధ్యలో ఆగిపోయిందని, ముప్పళ్లపాడులో 37మందికి 50 ఎకరాలు,మహమ్మాదాపురంలో 39మందికి 150 ఎకరాలు పంపిణీకి ప్రతిపాదనలు సిద్ధంచేసినా పంపిణీ జరగలేదన్నారు. హనుమంతుని పాడు మండల కేంద్రంలో 2018లో 46మంది పేదలకు అందజేసిన ఇంటిపట్టాలకు సంబంధించిన పొజిషన్‌ను ఇంతవరకూ చూపించలేదని ఆయన అన్నారు. రాజకీయ ఒత్తిళ్లతో కలెక్టర్ ఆదేశాలను కూడా గాలికొదిలేశారని ఆయన విమర్శించారు. భూసమస్యలు పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాచూటి సుశ్మిత, జి బాలయ్య, పి నెయా,ఎం నవజీవన్, సుబ్బారావు, పౌలు, కనకరాజు, పోతురాజు, మంగయ్య, ఏసేబు, కుమారి రాములు, జి కొండయ్య, డి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మాట్లాడుతున్న ఎం.రమేష్

మహాసభను జయప్రదం చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రమేష్

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

డిసెంబర్ 11న గిద్దలూరులో జరుగనున్న సిఐటియు మండలం మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అద్యక్షుడు ఎం.రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో బి.నరసింహులు అద్యక్షతన సిఐటియు మండల విస్తత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ఎం రమేష్ పాల్గొని మాట్లాడుతూ కార్మికులను ఐక్యం చేసేందుకు సిఐటియు మహాసభలు జరుతున్నాయన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య, మెప్మా ఆర్‌పి సంఘం అధ్యక్షురాలు జి.పద్మావతి, డి.రుతమ్మ, పి.సాయిలక్ష్మి, మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం నాయకులు ఎ.కుమారి, నర్సమ్మ, లక్ష్మీదేవి, స్కూల్ పారిశుధ్యకార్మిక సంఘం నాయకులు ఎస్‌కె.సమీరా, కాజమ్మ, జహీరా ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న నిర్వాసితులసంఘ నాయకులు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ కింద ముంపు గ్రామాలైన గొట్టిపడియ, అక్కచెరువు గ్రామాలకు చెందిన నిర్వాసితుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పునరావాస కాలనీలో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వెంటనే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ గాలి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ముంపు గ్రామాల నిర్వాసితులు సోమవారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు అవినీతి ఆక్రమాలు చోటు చేసుకున్నాయని వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని జరిగిన పనులపై విచారణ జరిపించాలని కోరుతూ మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గుమ్మా బాలనాగయ్య,ముంపు గ్రామాలకు చెందిన నిర్వాసిత ప్రజలు వేల్పుల చెన్నారెడ్డి, బుర్రి వెంటేశ్వర్లు, డేవిడ్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

సీతానాగులవరంలో 'గడపగడపకూ'

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని సీతానాగులవరం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలోసోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలను ప్రవేశపెట్టి అర్హులందరికీ 100శాతం లబ్ధి చేకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, సీతానగలవరం సర్పంచి తాడి ఆంజనేయులు, ఎంపిటిసి వేముల సాలమ్మ, అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, మండల కోఆప్షన్ సభ్యులు, ఎంపిడిఓ ఎస్.నరసింహులు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ బొడ్డుచర్ల శ్రీనివాసరావు, అగ్రికల్చర్ ఎపిఎం పిచ్చయ్య, ఎస్ఐ ముక్కంటి, సర్పంచులు యక్కంటి రామిరెడ్డి, జనామాల జాన్‌రత్నం, వైసిపి నాయకులు రమేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పల్లెపోగు ఎబినేజర్, తాటికొండ దాసయ్య, రేగులంకయ్య తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కనిగిరి

ఎల్‌ఐసిలో ఐఆర్‌డిఏ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఏజెంట్లు డిసెంబర్ 9న తలపెట్టిన ఛలో హైదరాబాదును జయప్రదం చేయాలని ఎల్‌ఐసి ఎఓఇ నెల్లూరు డివిజన్ ఉపాధ్యక్షుడు సిఎం కొండయ్య పిలుపునిచ్చారు. ఎల్‌ఐసి కార్యాలయం వద్ద గోడపత్రికను ఆవిష్కరించి , కరపత్రాన్ని విడుదల చేశారు. ఐఆర్‌డిఎ డ్రాఫ్ట్‌ను, ఎల్‌ఐసిలో బీమాసుగంను , డైరెక్ట్‌మార్కెటింగ్‌ను ,ఈ ఇన్సూరెన్స్ పాలసీలు నిలుపుదలచేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో ఐఆర్‌డిఎ కార్యాలయం వద్ద చేపట్టే దర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పి మహేష్, కె అనూక్, సిహెచ్ నారాయణ, పువ్వాడి తిరుపతయ్య, ఎస్‌వి అంకయ్య, చిట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

2న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-శింగరాయకొండ

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిసెంబర్ రెండో తేదీన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కొండపి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. సోమవారం జాబ్‌మేళా వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా వరికూటి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్, డిఆర్‌డిఎ జిల్లా ఉపాధి కార్యాలయాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి భరద్వాజ వెంకటేశ్వర్లు ,లోకనాథం పాల్గొన్నారు

వాటర్ ఫ్రిజ్ బహుకరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని క్రిష్ణవేణి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం యర్రగొండపాలెం ఆదిత్యా విద్యా సంస్థల చైర్మన్ సూరె వెంకట రమేష్ సోమవారం పాఠశాలకు వాటర్ ఫ్రిజ్ బహుకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ క్రిష్ణ, వైఎస్ ప్రిన్సిపల్ షరీఫ్, ఇన్‌ఛార్జి రెహమాన్, సూపర్‌వైజర్ గౌస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో తనిఖీ

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలం అన్నసముద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతన భవనాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల కో కన్వీనర్ యల్లారెడ్డి, ఎంపిటిసి ముసలయ్య, నాయకులు బాబురావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే

ప్రజాశక్తి-మార్కాపురం

మహాత్మా జ్యోతిబాపూలే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జ్యోతిబా పూలే వర్ధంతి వేడుకలు ఆయననివాస గృహంలో నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నలబోతుల కొండయ్య, వైసిపి నాయకులు మందటి మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ హాలులో..

మున్సిపల్ కౌన్సిల్ హాలులో

జ్యోతిబా పూలే బడుగు, బలహీన వర్గాల ప్రయోజనం కోసం పనిచేశారని మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ కొనియాడారు. జ్యోతిబా పూలే వర్ధంతి వేడుకలను స్థానిక పొట్టి శ్రీరాములు కౌన్సిల్ హాలులో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షుడు పిన్నిక లక్ష్మిప్రసాద్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కనిగిరి : సమాజంలో సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్ని తెలియజేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతిని పురస్కరించుకొని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వరు పూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. . ఈకార్యక్రమంలో సంఘనాయకులు పోతురాజు, మంగయ్య,జి ఏసేబు,ఎన్ జోషఫ్,జిదానయ్య, సిహెచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు. **చీమకుర్తి :** మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కెరాఘవరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దోమలపుల్లయ్య, జిల్లా కార్యదర్శి పివి శివనాగరాజు, జెఏసీ అధ్యక్షుడు డిసత్యం, నాయకులు పేరం శ్రీనివాసరావు, సిహెచ్‌అశోక్, కౌన్సిలర్లు సోమాశేషాద్రి, పి గంగయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి పూసపాటి వెంకటరావు, పిన్నికశ్రీను, బి మల్లికార్జునరావు, మర్రిలక్ష్మి నారాయణ, కోటారాములు, వెంకటరావు, దుర్గారావు, జి చంద్ర, తిరుపతిరావు, రాంబాబు, యాదగిరి, రామకృష్ణ పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా యర్రగొండపాలెంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచి రామావత్ అరుణాబాయి పాల్గొన్నారు. **పెద్దదోర్నాల:** స్థానిక టిడిపి కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావూపూలే వర్ధంతి సందర్భంగా టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అంటరాని తనాన్ని రూపుమాపేందుకు తన జీవితాన్ని త్యాగం చేశారని ఒంగోలు పార్లమెంటు టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బట్టు సుధాకర్‌రెడ్డి, షేక్.మాబు, ఈదర మల్లయ్య, దొడ్డా శేషాద్రి, దేసు నాగేంద్రబాబు, షేక్.బాష, వెంకటేశ్వర్లు, కటకాని వలి, తుమ్మలయ్య పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** స్థానిక పంచాయితీ కార్యాలయంలో మేజర్ పంచాయితీ సర్పంచి చిత్తూరి హారిక, పంచాయితీ కార్యదర్శి మోహన్‌రావు ఆధ్వర్యంలో జ్యోతిరావూపూలే వర్ధంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు వెంకటేశ్వరరెడ్డి, నాగ రాజు పాల్గొన్నారు. **పామూరు :** సోమవారం పామూరులోని ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర గల మహాత్మా జ్యోతిరావు పూలే గారి 132వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పామూరు మండలం మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యువతకు ఆదర్శనీయులు ముప్పరాజు శేషయ్య

ప్రజాశక్తి-కొండపి

పెరిదేపి గ్రామంలోని యువతకు ముప్పరాజు శేషయ్య నడిచిన మార్గం ఆదర్శనీయమని భగత్‌సింగ్ విజ్ఞాన కేంద్రం ఛారిటబుల్ ట్రస్టు కార్యదర్శి తాళ్లూరి ప్రభుదాసు పేర్కొన్నారు. సోమవారం కామ్రేడ్ ముప్పరాజు శేషయ్య 22వ వర్ధంతి సందర్భంగా 60 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుదాసు పాల్గొని మాట్లాడుతూ ముప్పరాజు శేషయ్యను ఆదర్శంగా తీసుకొని పెరిదేపి గ్రామంలో భవిష్యత్‌లో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. చదువుకొనే పిల్లలకు ఉచితంగా పుస్తకాల పంపిణీ, గ్రామంలో ప్రతి మూడు నెలల కొకసారి మెడికల్ క్యాంప్ నిర్వహణ, పేదలకు మందులు అందుబాటులో ఉండటానికి జనరిక్ మందులు అందచేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పెరిదేపి గ్రామ ప్రజల కోసం అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రంథాలయం ఏర్పాటు చేయడం , పేద విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు, కంప్యూటర్ శిక్షణ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మల్లెల రమేష్, కోశాధికారి లక్కపోగు లక్ష్మయ్య, సభ్యులు అంగలకుర్తి సురేష్ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న తాళ్లూరి ప్రభుదాస్

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కనిగిరి

డిసెంబర్ నెల 8,9,10 తేదిల్లో ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో జరగనున్న ఏపీ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు కోరారు. కనిగిరి పట్టణంలోని పులి వెంకటరెడ్డి పార్కువద్ద వ్యవసాయకార్మిక సంఘం జెండాను భూపోరాట కమిటీ నాయకురాలు ఆర్ సుస్మిత ఆవిష్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో జి కొండయ్య, జి బాలయ్య, డి బాలయ్య, జి రాములు, పోతురాజు, మంగయ్య, యు చెన్నయ్య పాల్గొన్నారు.

ముండ్లమూరు: ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 8. 9. 10 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న సందర్భంగా మహా సభ గోడపత్రికలను పొగాకు కార్మికులతో రాష్ట్ర కమిటీ సభ్యులు వెల్లంపల్లి ఆంజనేయులు మండలంలోని మారెల్ల గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది. వాల్ పోస్టర్ ఆవిష్కరణలో మల్లేశ్వరి సుబ్బులు ప్రేమమ్మ బుజ్జి రామాంజమ్మ కోటేశ్వరమ్మ నరసమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాలనాగయ్య

మార్కాపురం రూరల్: ఏపీ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం మండల పరిధిలోని గోగులదిన్నె గ్రామంలోని నాయకుడు గుమ్మా బాలనాగయ్య ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏలూరు జిల్లా సంగారెడ్డిగూడెంలో వచ్చే నెల డిసెంబర్ 8 9 10వ తేదీల్లో మహాసభ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తురక ఏడుకొండలు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పి.రూబెన్, ఎం కుమారి, ఎం అనిల్ కుమార్, మరియమ్మ, బాల శేషయ్య, రమేష్, శేషగిరిరావు, సుబ్బులు, ఏసుబాబు,పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కనిగిరి

డిసెంబర్ నెల 8,9,10 తేదిల్లో ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో జరగనున్న ఏపీ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు కోరారు. కనిగిరి పట్టణంలోని పులి వెంకటరెడ్డి పార్కువద్ద వ్యవసాయకార్మిక సంఘం జెండాను భూపోరాట కమిటీ నాయకురాలు ఆర్ సుస్మిత ఆవిష్కరించడం జరిగింది. ఈ మహాసభలలో గత మూడుసంవత్సరాలలో చేసిన ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. భవిష్యత్‌లో పేదల సమస్యలపై మరిన్ని పోరాటాలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జి కొండయ్య, జి బాలయ్య, డి బాలయ్య, జి రాములు, పోతురాజు, మంగయ్య, యు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి వైద్యసేవలు

ప్రజాశక్తి-కొండపి

ప్రతి గ్రామంలో ప్రభుత్వం అందించే అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ పి.అనూష ,డాక్టర్ కౌటిల్య తెలిపారు. సోమవారం కట్టావారిపాలెం గ్రామ సచివాలయంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా 47 మంది రోగులను పరీక్షించి అవసరమైన ముందులను ఉచితంగా అందచేశారు. మెరుగైన వైద్యసేవలను ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని, వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం సచివాలయానికి రాలేని వారికి ఇంటికి వెళ్లి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పెట్లూరు వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గుండె పోటుతో విశ్రాంత హెచ్‌ఎం మృతి

ప్రజాశక్తి - దొనకొండ:

విశ్రాంత హెచ్‌ఎం బెజవాడ బాలయేసు (64) గుండె పోటుతో సోమవారం మృతి చెందారు. మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన బాలయేసు దొనకొండలోని ఒబ్బాపురంలో నివాసం ఉంటూ ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా, ఇన్‌ఛార్జి ఎంఇఒగా సేవలందించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు. మండల యుటిఎఫ్ శాఖ సభ్యులు, పలువురు రాజకీయ నాయకులు, స్నేహితులు ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఆటో, ట్రాలీ డ్రైవర్స్ నగర మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఏపీ ఆటో, ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నగరం మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు దాసరి రమేష్, తంబి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆటో కార్మిక సమస్యలు పరిష్కార దిశగా ఆటో యూనియన్ పని చేస్తుందని, ఆటో కార్మికుల సమస్యలను చర్చించి ఆటో కార్మికుల రక్షణ, ఐక్యత కోసం మంగళవారం ఉదయం 11 గంటలకు సిఐటియు జిల్లా కార్యాలయంలో మహాసభ జరుగుతుందన్నారు. ఈ సభకు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, ఆటో యూనియన్ రాష్ట్ర నాయకులు పాల్గొటారన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు పాకల విద్యార్థులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 25,26 తేదీలలో కొండపి నియోజకవర్గస్థాయి ఆటలపోటీలు జరుగగా పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఆటలపోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.శివాజీ సోమవారం తెలిపారు.

నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ మల్లికార్జున్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారి గుహయ పుట్టినరోజు సందర్భంగా సోమవారం వారి తల్లిదండ్రులు ఆ పాఠశాలలోని విద్యార్థులందరికీ ,స్థానిక అంగన్వాడీ చిన్నారులకు కూడా పలకలు ,నోటు పుస్తకములు, పెన్నులు ,పెన్సిల్లు, స్వీట్లు పంచిపెట్టారు . కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కోసూరి విజయలక్ష్మి ,రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి మహంకాలి నరసింహారావు ,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కోటపాటి నారాయణ, ఉపాధ్యాయురాలు రమణి, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి -పర్చూరు

అణగారిన, వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి రామనాథం బాబు తెలిపారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పిచారు. ఈ కార్యక్రమంలో రావి రవీంద్రబాబు, కొల్లా సుభాష్ బాబు, కోటా హరిబాబు, కటారి అప్పారావు, లంకా శివ, ఒగ్గిశెట్టి శివనాగ ప్రసాద్, యద్దనపూడి హరిప్రసాద్, నరిశెట్టి విపిన్, కోటా శ్రీనివాసరావు, ఆవుల వెంకటేశ్వర్లు, బత్తుల అంకమ్మ, బండారు శ్రీను, పాలేరు వీరయ్య, నల్లగొర్ల వెంకటరావు, మల్లా శ్రీను, కంచనపల్లి రమేష్,పేర్ని హరి,షేక్ కాలేషా, ఆంజనేయులు, బాషా, కష్ణంశెట్టి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. **మేదరమెట్ల :** స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ భారతదేశంలోనే పుట్టిన మొట్టమొదటి సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ ఖాన్, గోలి రమణబాబు, గుడిమెట్ల రాజు, గొల్ల శ్రీనివాసరావు ,తెల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. **చీరాల:** జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు బిసి, ప్రజాసంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యదర్శి డాక్టర్ వరికూటి అమత పాణి, కబీర్ కుమార్ బాబు గోసాల అశోక్, పి నాని పలువురు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, కౌన్సిలర్లు మించాల సాంబశివరావు,కీర్తి వెంకటరావు, నాయకులు గోలి గంగాధర్ రావు, వాసు,శీను పాల్గొన్నారు. **అద్దంకి :** మహిళలకు చదువు, వితంతు వివాహాలు, మనుషులందరూ సమానమే అని నినదించిన మహోన్నత వ్యక్తి దివంగత జ్యోతిరావుపూలే అని ఆంధ్రప్రదేశ్ ఐక్య వేదిక అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు తెలిపారు. మహాత్మా జ్యోతి రావుపూలే వర్ధంతి సందర్భంగా స్థానిక బంగ్లా రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మహాత్మా పూలే వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతి రావ్ పూలే తాన భార్య సావిత్రి భాయికి విద్యనేర్పి, ఆమె ద్వారా అనేక మంది మహిళలకు విద్య నేర్పి మహిళా విద్యాచైతన్యాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత బ్యాంకు అధికారి, ప్రముఖ బుద్దిస్ట్ తాళ్లూరి బాబూరావు,

పూలే చిత్రటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

చెన్నుపల్లి నాగేశ్వరావు, తెలగతోటి రాధాకష్ణమూర్తి, అంకం నాగరాజు, ఇస్తర్ల వెంకట సుబ్బారావు, బుజ్జి కొమ్మాలపాటి, అనురాధ, కిషోర్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **భట్టిప్రోలు :** సంఘసంస్కర్త, కుల నిర్మూలనకు కషిచేసిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డి. లలితకుమారి ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మహిళాభివద్ధే ద్యేయంగా పని చేసిన పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి టి.ఉదయ్ భాస్కరి, ఎంపిడిఒ చంద్రశేఖర్, పిఆర్ ఎఇ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. **మద్దిపాడు :** మహ్మాతా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని మల్లవరం విజయభవన్‌లో నియోజక వర్గ స్థాయిలో జ్యోతిరావు పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి, జడ్‌పిటిసి తేళ్ల భాగ్యలక్ష్మి, వైసిపి నాయకులు వాకా కోటిరెడ్డి, ఎం. సంజీవరావు, ఎఎంసి చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, మాజీ చైర్మన్ ఇనకంటి పిచ్చిరెడ్డి, విశ్రాంత ప్రొఫెసర్ సంజీవరావు, సిడిపిఒ యువాంజలిన్, ఎపిఎంలు పాల్గొన్నారు. **బాపట్ల రూరల్ :** ప్రతి ఉపాధ్యాయుడు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వినయ్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి నిర్వహిం చారు. ఈ సందర్భంగా చీలిరోడ్డు వద్ద ఉన్న జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మచ్చ వెంకటేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మద్దాల సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి జి.రాజేష్, కర్లపాలెం మండల శాఖ అధ్యక్షుడు ఈపేరా వెంకటేశ్వర్లు. గుంతకల్

పూలే చిత్రటానికి నివాళులర్పిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

నన్నూరయ్య, బాపట్ల మండల శాఖ సీనియర్ నాయకులు పోస్టర్పు శ్రీనివాసరావు,వాసు చక్రధర్, బొంతగాల కోటేశ్వరరావు, పొన్నం రాజు, దాసరి భాస్కరరావు, ఉమామహేశ్వరి పాల్గొన్నారు. **రేపల్లె :** బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి మహ్మాతా పూలే అని రేపల్లె తాలుకా ఎస్‌సి,ఎస్‌టి, మైనారిటీస్ సమైక్య అధ్యక్షుడు దారం సాంబశివరావు తెలిపారు. అంబేద్కర్ భవనంలో పూలే వర్ధంతి నిర్వహించారు. వైసిపి కార్యాలయంలో పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకష్ణమూర్తి ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించారు. టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దారం సాంబశివరావు, శ్రీనివాసరావు దర్శి భాస్కరరావు, సాదిక్ బాషా, పీట వెంకట్, వెంకటేశ్వరరావు, కంచర్ల వెంకట్రావు, విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు, చెన్ను నాగమల్లేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, చాల్లే పాల్గొన్నారు. **బాపట్ల జిల్లా :** మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా స్పందన హాల్ లో పూలే చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్,జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. పూలే వర్ధంతి సందర్భంగా ఎస్‌పి వకుల్ జిందాల్, అడిషనల్ ఎస్‌పి మహేష్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్‌పి లక్ష్మయ్య , డిఎస్‌బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎం శివప్రసాద్ రావు, అడ్మిన్ ఆర్ఐ ఎల్.మన్మథరావు , వెల్ఫేర్ ఆర్ఐ బి. శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** స్థానిక టిడిపి కార్యాలయంలో జ్యోతిబాపూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు. టిడిపి బాపట్ల పార్లమెంటు బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్‌పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు నార్నె మాధవీలత, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మాదాల శ్రీనివాసరావు, టిఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు పూర్తి చేయాలి

గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి- రేపల్లె

టిడ్కో గృహనిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ డిమాండ్ చేశారు. రేపల్లె పట్టణ పరిధిలోని అరవపల్లిలో వివిధ దశల్లో నిర్మాణంలో నున్న టిడ్కో గృహాలను సిపిఐ బృందం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు పేదలందరికీ పక్కాగహాలు నిర్మించి ఇవ్వాలనే ఆశయంతో పట్టణ పరిధిలోని 1,400 మంది పేదలకు మూడు రకాల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీప్లస్‌త్రి గహాల నిర్మాణాన్ని రూ.92 కోట్ల వ్యయంతో చేపట్టినట్లు తెలిపారు. అనంతరం అధికారంతోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం టిడ్కో గహ నిర్మాణాలను నిలుపుదల చేయడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. టిడ్కో గహ సముదాయాలు, జగనన్న కాలనీలలో ప్రజలకు అవసరమైన తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, శానిటరీ సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. టిడ్కో గహాలను లబ్ధిదారులకు ఇవ్వాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 5 నుంచి వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాపట్ల జిల్లా కార్యదరి పి. నాగాంజనేయులు, రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, బిక్షాలు, మధు తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ సందర్శన

విద్యార్థులతో మాట్లాడుతున్న శరత్ చంద్ర

ప్రజాశక్తి-పర్చూరు

సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు కనీస వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని బాపట్ల పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మొవ్వ శరత్ చంద్ర కోరారు. పర్చూరులోని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ఆదేశాల మేరకు సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పాత స్కూల్, హాస్టల్ శిధిలావస్థలోకి చేరడంతో గత నాలుగు సంవత్సారాలుగా అద్దె భవనంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇరుకు భవనంలో హాస్టల్, స్కూల్ నడపడం వల్ల విద్యార్థులు అవస్థలకు గురవుతున్నట్లు తెలిపారు. ఈ కారణంగా గతంలో 180 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 80కి తగ్గినట్లు తెలిపారు. హాస్టల్, స్కూల్, డార్మటెరీ,డైనిగ్ హాల్ కలిపి ఒకే రూంలో ఉన్నట్లు తెలిపారు. ఫ్యాన్లు సక్రమంగా తిరగడం లేదని తెలిపారు. దీంతో దోమల బెడద అధికంగా ఉంద న్నారు. ఈ కార్యాక్రమంలో పర్చూరు మండల అధ్యక్షుడు షంషుద్దీన్, నాయకులు నవాబ్ జానీ, సాయి, బోరుగడ్డ ఆనంద్, ఉడత దేవేంద్ర, బాలాజీ, పరిశా గోపి పాల్గొన్నారు.

పుస్తకాలు బహూకరిస్తున్న దాత

పుస్తకాలు బహూకరణ

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెంలోని సారస్వతనికేతనం గ్రంథాయాలనికి తోట హనుమంతరావు. ధర్మపత్ని సుజాత కుమారుడు అమరావతి సచివాలయ ఎఒ శాంతి స్వరూప్ రూ. 50 వేల విలువైన పుస్తకాలను సోమవారం బహూకరించారు. జనరల్ నాలెడ్జి, సివిల్స్‌ఉద్యోగాలు, దేశ విదేశాల ఉద్యోగాలకు సంబంధించిన పరిజ్ఞానం కలిగిన పుస్తకాలను వేటపాలెం జడ్‌పిటిసి బండ్ల తిరుమలా దేవి. పట్టభద్రులు సంఘం అధ్యక్షుడు పత్తి వెంకట సుబ్బారావు, విశ్రాంత ఉద్యోగి మెడికల్ ఆఫీసర్ నున్నా రామారావు, శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి సుశీల చేతుల సిబ్బందికి సారస్వతకేతనం సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది శ్రీవల్లి, శాంతారావు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

సుబ్రహ్మణేశ్వరికి నివాళి

ప్రజాశక్తి-భట్టిప్రోలు(వేమూరు)

వేమూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, టిడిపి నాయకుడు జొన్నలగడ్డ విజయబాబు తల్లి సుబ్రహ్మణేశ్వరి (80) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆమె మృతదేహన్ని మాజీ మంత్రి, టిడిపి పొలిటీ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబానికి సంతాపం, సానుభూతిని తెలిపారు. అనంతరం భట్టిప్రోలు మండలం పెధపులివర్రు గ్రామంలో ఇటీవల మతి చెందిన పలువురు టిడిపి నాయకుల సంస్మరణ సభలో నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, డిసిసిబి మాజీ చైర్మన్ ముమ్మనేని వెంకటసుబ్బయ్య,నాయకులు సాయిబాబా, దినకరబాబు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్నన జడ్‌పిటిసి

జడ్‌పిటిసి జన్మదిన వేడుకలు

కారంచేడు : స్థానిక జడ్‌టిపిసి యార్లగడ్డ రజిని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు సోమవారం నాడు ఘనంగా జరిగాయి ఎంపీపీ నీరు కట్టు వాసు బాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లా గంగభవాని సుభాష్ , కారంచేడు తహశీల్దారు సుశీల , ఎంపిపి మధు, ఎపిఒ ప్రదీప్, విద్యాశాఖ కార్యాలయ సుపరిండెంట్ లక్ష్మీనారాయణ, వైసిపి మండల వైసిపి అధ్యక్షుడు దాండా చౌదరి బాబు, కారుముడి సుబ్బారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ముల్లా నూర్ అహ్మద్ , పాదర్తి వెంకటరత్నం తదితరులు జడ్‌పిటిసి రజినికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రైతుల గోడు పట్టేదెవరికి.?

- సాగు చేసిందొకటి.. ఈ-క్రాప్ నమోదు మరొకటి..
- ఆర్‌బికెల సిబ్బంది పొరపాటు ఫలితం
- దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని కొల్లూరు గ్రామంలో రైతులు ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎంటియు 1061 రకం వరి పంట వేశారు. కానీ అక్కడి రైతుభరోసా సిబ్బంది సదరు వరి పైరును ఈ-క్రాప్‌లో బిపిటి 5204గా నమోదు చేశారు. ఈ కారణంగా అక్కడి రైతులు తాము సాగు చేసిన ఎంటియు 1061 రకం వడ్లను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునే వీలు లేకపోయింది. గ్రామంలోని రైతులు గత ఏడాది ఎంటియు 1061 రకం వరిధాన్యానికి మంచి ధర పలకడం, దిగుబడులు కూడా బాగా రావడంతో ఈ ఖరీఫ్‌లో కూడా సుమారు 200 ఎకరాల్లో రైతులు ఇదే రకం పైరు సాగు చేశారు. రైతు భరోసా కేంద్ర సిబ్బంది పంట అంతటిని ఈ-క్రాప్ లో నమోదు చేశారు గానీ తప్పుగా ఒక పంటకు బదులు మరో పంటను నమోదు చేశారు. తీరా పంట చేతికి వచ్చి ఆర్‌బికె ద్వారా ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునేందుకు వెళ్ళిన రైతులకు చుక్కెదురైంది. ఆర్‌బికె సిబ్బంది చేసిన పొరపాటుతో వారి ఆశలు ఆవిరయ్యాయి. రైసు మిల్లుల ద్వారా పంట అమ్ముకుందామన్నా వారు కొనేందుకు ముందుకు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం కొల్లూరు రైతులు ఎన్‌వి కృష్ణారావు, యన్.లక్ష్మి, జివి రామకృష్ణ తదితరులు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ విజయకృష్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. తమ పంటను ఈ-క్రాప్ నమోదులో సవరించి న్యాయం చేయాలని కోరారు. పంట నమోదులో జరిగిన తప్పు గురించి కొల్లూరు వ్యవసాయాధికారి ద్వారా విచారణ చేస్తామని, ప్రస్తుతం ఈ-క్రాప్‌లో పంట నమోదు సవరణ చేయడం కుదరదని జిల్లా వ్యవసాయాధికారి అబ్దుల్ సత్తార్ తెలిపారు.

సచివాలయాల ద్వారా సమస్యలు పరిష్కారం

వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు

ప్రజలతో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

ప్రజాశక్తి-శింగరాయకొండ

గ్రామాల్లో సచివాలయాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా పూర్తిస్థాయి సమస్యలు పరిష్కారం అవ్వాలని కొండపి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. సోమవారం నాడు శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని సచివాలయం-2లో గోపాల్‌నగర్, శ్రీరామ్‌నగర్‌లో సచివాలయం-3 పరిధిలోని బుంగు బావి సెంటర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి ఒంగోలు పార్లమెంటు వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, దేవస్థానం చైర్మన్ పామర్తి మాధవరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్‌డి సర్దార్, ఎస్ కే సలీంబాషా, ఎస్‌కె సలీం, ఎస్.కె పటేల్ పాల్గొన్నారు.

అర్హత కలిగిన వారికి స్థలమివ్వాలి

శింగరాయకొండ మండలంలోని జగనన్న కాలనీలో అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్లాటు మంజూరు చేయాలని వరికూటి అశోక్ బాబు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగస్తులతో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కట్టా శోభారాణి, తహశీల్దార్ ఉష, ఎండిఓ ఎస్ కే జమి ఉల్లా, పంచాయతీరాజ్ జెఇ కోటా శ్రీహరి, మండల విద్యాశాఖ అధికారి బి శివ నారాయణ, ఎఇ సాంబశివరావు పాల్గొన్నారు.

సిఎం జగన్‌ను కలిసిన మాగుంట

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని వినతి

సిఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలోని ముఖ్య సమస్యలపై చర్చించారు. రైల్వే అధికారుల కోరిక మేరకు శింగరాయకొండ, సూరారెడ్డిపాలెం, టంగుటూరు, ఒంగోలు వద్ద రైల్ అండర్, ఓవర్ బ్రిడ్జిల సత్వర నిర్మాణానికి కావలసిన స్థలాలు, సదుపాయాల కల్పనకు రాష్ట్ర అంగీకారం తెలపాలని కోరారు. వెలిగొండ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, రహదారుల నిర్మాణం, మరమ్మతుల సమస్యలు తెలియజేసి వెంటనే చర్యలు చేపట్టాలని, ప్రజాప్రతినిధులతో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ఈ సమస్యల పరిష్కారానికి త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని మాగుంట తెలిపారు.

ప్రతి పేదవాడికీ మెరుగైన వైద్యసేవలు

- ప్రభుత్వ ఆసుపత్రులను చిన్నచూపు చూడొద్దు
- నేను కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ చేయించుకున్నా..
- కలెక్టర్ విజయకృష్ణన్

హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవంలో భాగంగా జ్యోతిప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-అద్దంకి

ప్రతి పేదవాడికీ మెరుగైన వైద్యసేవలు అందించాలని ప్రభుత్వం డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీలో అనేక వైద్యసేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని, ఆరోగ్యశ్రీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్ కోరారు. స్థానిక 8వ వార్డు పరిధిలోని గురకాయపాలెంలో వైయస్ఆర్ హెల్త్ క్లినిక్‌లో అన్ని వసతులతో కూడిన భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఆ హెల్త్‌క్లినిక్‌ను సోమవారం కలెక్టర్ విజయకష్ణన్ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ క్లినిక్‌లో అందుబాటులో ఉన్న అధునాతన పరికరాలను పరిశీలించి.. అందించే సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ క్లినిక్‌లో ఒక డాక్టర్, ఇద్దరు స్టాఫ్‌నర్సులు, ఏఎన్‌యం, సిబ్బంది అందరూ ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉండి.. వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ బడులు, ఆసుపత్రులని చిన్నచూపు చూడవద్దని, ఈ హెల్త్ క్లినిక్ లో అన్ని వసతులతో కూడిన వైద్య పరికరాలతో పాటు వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. తాను కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ చేయించుకున్నానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం ఆశావర్కర్లతో మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం ద్వారా ఏఏ సేవలు అందుతున్నాయో అడిగి తెలుసుకొని కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి గర్భిణీని మీ ఆడబిడ్డగా భావించాలే తప్ప కేవలం ఉద్యోగంగా భావించరాదని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర సాప్ నెట్ వర్క్ చైర్మన్ బాచిన కష్ణ చైతన్య, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గరటయ్య, చీరాల ఆర్‌డిఓ సరోజిని, డిపియం రోహిణీరత్నశ్రీ, సిహెచ్ ప్రేమపావని, మోదేపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎన్.జయచంద్రరావు, కమిషనర్ టి.రవికుమార్, చైర్ పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ పాల్గొన్నారు.

వెలవెలబోయిన గ్రామసభ

ప్రజాశక్తి-కొండపి

గ్రామస్తులకు సమాచారం లేకుండా గ్రామసభ నిర్వహించడంతో ప్రజలు లేక సభాప్రాంగణం వెలవెలబోయిన ఘటన స్థానిక సచివాయంలో చోటుచేసుకుంది. సోమవారం ఎంపిడిఒ బ్రహ్మయ్య అధ్యక్షతన స్థానిక సచివాలయంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం రూ.2 కోట్లు విలువైన పనులు చేయడం జరిగిందని, రాబోయే సంవత్సరానికి రూ. 2.50 కోట్ల విలువైన పనులు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. గ్రామసభకు ప్రజలు రాకపోవడంతో సచివాలయంలో ఆధార్‌కార్డులు తీయించుకునేందుకు వచ్చిన పక్క గ్రామాలకు చెందిన వారినే గ్రామస్తులుగా చూపించిన అధికారుల తీరును పలువురు తప్పుపడుతున్నారు.

స్పందన ఫిర్యాదులపై తక్షణ చర్యలు

ఎస్‌పి మల్లికగర్గ్

సమస్యలు వింటున్న ఎస్‌పి మల్లికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

స్పందన ఫిర్యాదులపై చట్టప్రకారం విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్‌పి కార్యాలయం నందు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి 94 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అందులో ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని.. డబ్బులడిగితే బెదిరిస్తున్నారని ఫిర్యాదులు, ఫ్యాక్టరీలో గ్రానైట్ తీసుకుని డబ్బులు ఇస్తానని ఇప్పటివరకు చెల్లించలేదనే ఫిర్యాదులు, ఇతర ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఎయస్‌పి కె.నాగేశ్వరరావు (అడ్మిన్), శ్రీధరరావు(క్రైం), ఎస్‌బి డిఎస్‌పి బి.మరియదాసు, ట్రాఫిక్ డిఎస్‌పి వి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆ సైలెన్సర్లు వాడొద్దు

విపరీతమైన శబ్దం వచ్చే సైలెన్సర్లు ఉన్న ద్విచక్రవాహనాలు వాడితే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్‌పి మల్లికగర్గ్ హెచ్చరించారు. సోమవారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. నగరంలో శబ్దం ఎక్కువగా వచ్చే సైలెన్సర్లను వాడే వాహనదారులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కంపెనీ వారు ఇచ్చిన సైలెన్సర్లనే ఉపయోగించాలన్నారు.

జ్యోతిరావుపూలేకు ఘన నివాళి

వెనుకబడిన వర్గాలతో పాటు నిమ్న జాతుల అభ్యుదయం కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే అని జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌పి కార్యాలయంలో సోమవారం 132వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి.. ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎయస్‌పిలు కె.నాగేశ్వరరావు, శ్రీధరరావు, అశోక్‌బాబు, డిఎస్‌పిలు పాల్గొన్నారు.

ఫూలే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి

కలెక్టర్ దినేష్ కుమార్

ఫూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహాత్మా జ్యోతిరావ్ ఫూలే స్ఫూర్తితో జిల్లాను అభివద్ధిపథంలో నడిపేందుకు కృషి చేస్తామని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ చెప్పారు. ఫూలే 132వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం కొత్త కూరగాయల మార్కెట్ సమీపంలోని ఆయన విగ్రహానికి కలెక్టర్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఇతర అధికారులు పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబాటుతనాన్ని అధిగమించేందుకు విద్యే కీలకమని గుర్తించి ఈ దిశగా విద్యావ్యాప్తికి ఫూలే విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో జిల్లాలోనూ ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ఉన్నత విద్యాభ్యాసం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఆయా వర్గాల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ జ్యోతిరావ్ ఫూలే ఆశయ స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. మహిళా సాధికారతకు కూడా ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ అధికారి అంజల, ఎస్.సి. సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్‌టి సంక్షేమ అధికారి జగన్నాథరావు, డి.ఆర్.డి.ఎ. పి.డి. బాబూరావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పలు బి.సి. కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.